నాకు ముష్టివాళ్ళంటే ఏమాత్రం సాను భూతి లేదు. పైగా ఒళ్ళు మంటకూడాను. ఐతే, ముష్టెత్తుకోడాన్ని నిరసించేవాడినీ, మొహం చిట్లించి "చిల్లర లేదు ఫో" అని కసురుకొనే వాడినీ కూడా ఆర్టీసి బస్టాండ్‌లో అడుక్కొనే ఓ ముసిలవ్వకి చేతికందిన చిల్లర దానం చేస్తుంటాను. కారణం - ఆ అంతకన్నా జీవనాధారం లేకపోదం.

కాసుతీసి వేశాను. కృతజ్ఞతాటించుకొంటూ, వెళ్ళిపోయింది. తాతయ్య బస్సెక్కేక జాగ్రత్తలు చెప్పి వెళ్ళొస్తానని వీడ్కోలు చెప్పి-బస్సు దిగుతున్నాను. మళ్ళీ అవ్వ ఎదురొచ్చింది - "బాబూ, దర్మం".

"ఇప్పుడేకదా! పావలాకాసిచ్చాను" అన్నాను.

అంతే!



# ముష్టిఘాతం

## ఎస్.ఎ.రవూఫ్

మన సినీస్టార్లకీ, పొలిటీషియన్లకీ తేడా లేదు. ఒకళ్ళు రంగు పూసుకొని, ఇంకొకళ్ళు పూసుకోకుండా నటిస్తుంటారు. ఇప్పుడు రాజకీయవాదులు కూడా మొహానికి రంగు పూసుకొని వేషాలు మారుస్తున్నారు. వారు వీరు కావడం మూలాన్నేమో? వీళ్ళిద్దరూ ప్రజల్లో ఉన్న క్రేజ్‌ని క్యాష్ చేసుకొంటూ, ముష్టెతుకొంటున్నారు. నాకీ ఖరీదైన ముష్టివాళ్ళంటే మహాకంపరం. అవసరంమొస్తే, జానెడు పొట్ట కోసం కోటి పాట్లు పడే వీధి బిచ్చగాడికే నాఓటిస్తాను.

ఆర్టీసి బస్టాండ్ మా కాలేజికి స్ట్రెయిట్ ఆపోజిట్ వల్ల, మాస్టూడెంట్స్‌కి అక్కడి క్యాంటిన్‌లో ప్రత్యేకం దొరికే "టీ" కోసం, వారపత్రికల కోసం, ఎవరేనా "క్యాట్స్" ఊళ్ళకి ప్రయాణం కడితే, "టాటా" చెప్పటం కోసం, అవర్లకి అవర్లు ఎగ్గొట్టి కాలక్షేపం చేస్తుంటాం. అలా వెళ్ళినప్పుడల్లా ఆ అడుక్కొనే అవ్వ ప్రత్యక్షం. ఆమెకి చిల్లరేయటం మా నిత్యకృత్యం.


మాతాతయ్య మా సొంతూరికి వెడుతుంటే, బస్సెక్కించటానికోసాడు బస్టాండ్ కెళ్ళాను. బస్సుకోసం ఎదుర్చూస్తున్నాం. "బాబూ, దర్మం సేయండి" అలవాటైన గొంతు! ఇంకెవరూ, ఆర్టీసి అవ్వే! ఓ పావలా

"ఎప్పుడిచ్చినావు. దర్మం సేయమంటే, సేయకుండా సేసినానంటుండాడు. సదూకొన్న మారాజా ఎసువంటి మాటలు మాట్లాడుతుండావు" అంటూ, గయ్యిన లేచి పోట్లాటకి దిగింది.

ఈ ముసిల్ది ఇంతకాలం నించి ఒక కోణం నించే తెల్సు. అందరూ నావేపు ఆసక్తిగా చూస్తున్నారు. బిక్కచచ్చి శత్రువుల చేతిలో చిక్కిన క్షతగాత్రుడిలా తలొంచుకొని, ఓ పది పైసల నాణెం ఆమె చేతిలో పడేసి మౌనంగా నడిచాను.

మానలేదు. ఆర్టీసి అవ్వకి చిల్లరేయటమూ మానలేదు. ఆమె నోటికి జడిసికాదు. ఆమె బతక నేర్చినతనానికి. ఆమె దృక్కోణం నించి చూస్తే, ఆమె కించపడనక్కర లేదు. ఎందుకంటే-; అందుబాటుని బట్టి అందరూ దోపిడి చేస్తారు - అందులో తరతమ భేదాలు అంతే! అదీకాక ముష్టెత్తుకోడానికి భేదాలు అంతే! అదీ కాక ముష్టెత్తుకోడానికి నిజాయితి అంతకన్నా అఖ్ఖర్లేదుకనక.

*



### స్వపరిచయం

పుట్టింది 22-12-1963న హిల్‌కాలని, నాగార్జున సాగర్‌లో. అమ్మా నాన్న — సమీ ఉన్నీసా, నూర్ అహమద్. నాన్నగారు సత్తెనపల్లిలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఎక్సైజ్. స్వస్థలం: నరసరావుపేట. ప్రస్తుతం కాకినాడ — రంగరాయ వైద్య కళాశాలలో విద్యాభ్యాసం.

చిన్నప్పట్నించి కవిత్వమంటే జిజ్ఞాస. నాన్నగారి నించి సాహిత్య వారసత్వం. ఏడాది క్రితం అచ్చులో "అంతర్నేత్రం" కవితా సంపుటి. తిలక్, ఇస్మాయిల్ అభిమాన కవులు. చెలం అంటే ప్రత్యేక అభిమానం. రఫీ స్వరంలోని మార్దవం, ముఖేష్ పాటల్లోని విషాదపు జీర ఇష్టం.

— ఎస్.ఎ.రవూఫ్

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ)వారి 1985 మినీకథల పోటీలో రు.250/-లు బహుమతి పొందిన రచన!